08ATP27_08ATP27.qxd 22-10-2024 PM 10:30 Page 1



# భారీ వర్షానికి తెగిన కనగానపల్లి చెరువు

- వందల ఎకరాల్లో నీట మునిగిన పంట - రాకపోకలు నిలిచిపోయిన పలు గ్రామాలు



దాదులూరు పోతులయ్య స్వామి దేవాలయం వద్ద పారుతున్న వంక



తెగిపోయిన కనగానపల్లి చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీత

**కనగానపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

మండలంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంఓలని చెరువు కట్ట తెగిపోవడంతో దిగువ ఉన్న పంట పొలాల్లోకి నీరు రావడంతో వందలాది ఎకరాల్లో వరి పంట మునిగిపోయింది. భారీ వర్షానికి వరి, వేరుశనగ, టమాట, మిగతా కూరగాయాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో రైతులకు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. దాదులూరు పోతులయ్య స్వామి దేవాలయం వద్ద వంక ఉధృతంగా ప్రవహించింది. తల్లిమడుగుల, కనగానపల్లి వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మధ్యాహ్నం రెండుగంటల వరకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ భారీ వర్షానికి తారు రోడ్లు అక్కడి కక్కడే పాక్షికంగా దెబ్బతిన్నాయి. మండలంలో 198 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

**తెగిపోయిన చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే సునీత :** సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కనగానపల్లిలోని తెగిపోయిన చెరువును రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం పరిశీలించారు. అలాగే ఆమె నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో ఫోన్‌లో తెగిపోయిన చెరువు మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు. అలాగే వేలాదిఎకరాల్లో నీటి మునిగిన పంటలను ఆమె పరిశీలించారు. నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చున్నాయుడుకు కూడా ఫోన్ ద్వారా ఆమె జరిగిన నష్టాన్ని ఆయనకు తెలిపారు. అలాగే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కీన్వనర్ యాతం పోతులయ్య, తహశీల్దార్ రమాదేవి, మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణకుమారి, మండల ఇరిగేషన్ ఏఈ మురళీ పలువురు అధికారులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# మా డ్యూటీ మేము చేశాం..తప్పు చేస్తే ఊరుకోం

- ఫిర్యాదుపై విచారణకి వెళ్లిన కానిస్టేబుల్‌పై అసభ్యంగా ప్రవర్తించారు - మద్యం మత్తులో కానిస్టేబుల్ మొబైల్, టూవీలర్ కీస్ లాక్కున్నారు
- ఇలాంటి వ్యక్తులకు మాజీ మంత్రి సపోర్ట్ చేయడం బాధాకరం - స్పందించిన గోరంట్ల సిఐ శేఖర్

**గోరంట్ల, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం గడ్డంతాండాలో జరిగిన ఘర్షణ సంబంధించి పోలీసులు స్పందించిన తీరు సక్రమంగానే వుందని ఎవరిపై బాధ్యతాయుతంగా ప్రవర్తించలేదని గోరంట్ల సిఐ శేఖర్ స్పష్టం చేశారు. గడ్డంతాండాకు చెందిన వైసిపి శ్రేణులపై కేసు నమోదు సంఘటనపై గోరంట్ల ఎస్ఐ శ్రీనివాసులును వివరాలు అడిగితే బాధ్యత లేకుండా ప్రవర్తించాడని ఆరోపిస్తూ మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్ మంగళవారం తన అనుచరులతో పోలీసుస్టేషన్‌కు చేరుకుని పోలీసులపై ఆరోపణలు గుప్పిస్తూ మండిపడ్డ సంఘటనపై సిఐ స్పందించారు. ఈ సందర్భంగా సిఐ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 19న గడ్డంతాండాలో వైసిపికి చెందిన పెళ్లి వివాహ ఊరేగింపు జరిగిందని ఆ సమయంలో మద్యం మత్తులో కొందరు అదే గ్రామానికి చెందిన లక్ష్మీరాంనాయక్‌పై దాడి చేశారని ఈ సంఘటనపై ఆయన భార్య మౌనికబాయి దాడి చేసిన వారిని ప్రశ్నిస్తే ఆమెపై సైతం దాడి చేశారని వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు. అయితే ఇందులో భాగంగా విచారణకోసంవెళ్లిన కానిస్టేబుల్‌కు సంబంధించిన పర్సనల్ మొబైల్‌తో పాటు మోటార్‌సైకిల్ తాళం చెవులను బలవంతంగా లాక్కున్నారని ద్విచక్రవాహనానికి సంబంధించి ఎలక్ట్రిక్‌వైరును సైతం ధ్వంసంచేశారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఐదు మందిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఈసంఘటనపై పోలీసులమనోభావాలు దెబ్బతినేలా మాజీమంత్రి ఉషాశ్రీచరణ్ మాట్లాడడంసరైందికాదన్నారు. కానిస్టేబుల్ విచారణకు వెళ్లిన సందర్భంలో గొడవకు కారణంఅయిన వ్యక్తులుచేసినప్రవర్తనలకు సంబంధించి వీడియోలు పోలీసుల వద్ద వున్నాయని తెలిపారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో మాకు అందరూ సమానమేనని ఆయన అన్నారు.





పాత్రికేయులతో మాట్లాడుతున్న సిఐ శేఖర్, మాజీ మంత్రికి కేసు వివరాలు వెల్లడిస్తున్న సిఐ

## వర్షబీభత్సానికి నేలపాలైన పంటలు



వర్షానికినేలపాలైన వరిపంటను చూపుతున్నరైతన్న దృశ్యం

**బుక్కపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

ఇటీవల తుఫాను ధాటికి ఏకధాటిగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నేలపాలవడంతో రైతన్నలకు ఆవేదనే మిగిలింది. మండల వ్యాప్తంగా సుమారు 100 ఎకరాల్లో వరిపంట నష్టం వాటిల్లినట్లు తెలుస్తుండగా, 50 ఎకరాల్లో వేరుశనగ, 30 ఎకరాల మేర మొక్కజొన్న, ఇంకా మిరప, టమోట, వంటి పంటలు దెబ్బతిని రైతన్నలకు కంటతడి పెట్టిస్తున్నాయి. చేతికి అంది వచ్చిన పంటలు నేలపాలు కావడంతో రైతన్నలు లబోదిబో మంటున్నారు. ప్రభుత్వం తగిన పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## భూ సమస్యలపై గ్రామ సభలు

**కణేకల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న తహసీల్దార్

కణేకల్లు మండలంలో 2021-2024లో తొమ్మిది గ్రామాల్లో నిర్వహించిన భూ రీ సర్వే నిర్వహించారు. ఆ గ్రామంలోని భూ సమస్యలు ఉంటే ఈ నెల 23వ తేదీ నుండి 25వ తేదీవరకు ఆ తొమ్మిది గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామసభల్లో భూ రీ సర్వేకి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే గ్రామసభల్లో ఫిర్యాదు చేయాలన్నారు తహసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. 23వ తేదీన తుమ్మిగనూరులో ఉదయం 10.30గంటలకు, ఎర్రగుంట లో మధ్యాహ్నం 2.30కి, 24వ తేదీన ఉదయం బిదురుకొంతం, మధ్యాహ్నం గేణిగేర, 25వ తేదీన ఉదయం రచ్చుమర్రి, మధ్యాహ్నం గరుడచేడు, 26వ తేదీన ఉదయం మాల్యం, మధ్యాహ్నం ఎన్.హనుమాపురం, 28వ తేదీన ఉదయం సొల్లాపురం గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఫణికుమార్ ప్రజలకు సూచించారు.

## పుల్లికంటలో సిసి రోడ్డుకు భూమిపూజ



సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

**అమరాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

మండలంలో ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇందులో భాగంగా సిసి రోడ్లకు భూమిపూజ కార్యక్రమాన్ని టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎంపిడిఒ రామారావులు నిర్వహించారు. మండలంలోని మద్దనకుంట పంచాయతీ పులికుంట గ్రామంలో ఏపిఒ జగదీష్ గ్రామ కార్యదర్శి జీవన్ సమక్షంలో సిసి రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సిసి రోడ్డు నిర్మాణానికి కృషి చేయనున్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు మద్దనకుంట రఘు, పుల్లికుంట రాజన్న, డీలర్ సురేష్, మాజీ ఎంపిటిసి రవిప్రకాష్, మాజీ ఎంపిపి రామిరెడ్డి, మాజీ సర్పంచు శకునప్ప, చంద్రశేఖర్‌గౌడ్, రాధాకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు రంగారెడ్డి, చంద్రశేఖర్, ఓంకార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల రక్షణ మనందరి బాధ్యత

**అమరాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎంఇఒ

మండలంలోని హేమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాయతీయ బాలికల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి సంస్థ రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించి తమ కలలను సాకారం చేసుకోవాలన్నారు. మండల విద్యాధికారి రాఘవయ్య మాట్లాడుతూ బాలికల సంరక్షణ అందరి బాధ్యతన్నారు. బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా బాల్య వివాహాలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయమ్మ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సిద్దేశ్వర్, ఆర్డీటి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిన్న కురిసిన భారీ వర్షానికి మాల్యం వేదావతి హగిరి రోడ్డు బంద్

**కణేకల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మాల్యం వేదావతి హగరి రోడ్డు పైన నీళ్లు ప్రవహిస్తున్నాయి. వాహనదారులకు రాకపోవుటకు దారి రోడ్డు ప్రమాదకరంగా ఉంది. కావున ప్రజలు ఎవరు దారిపై రాకపోకలు నిలిపివేసినట్లు తహసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. గత రెండు నెలల్లోనే ఈ రోడ్డు సుమారు ఐదుసార్లు కొట్టుకు పోవడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు యుద్ధ ప్రాతిపదికన పైపులు మీదకు మట్టివేసి యధావిధిగా రోడ్డును ప్రారంభించారు. నిన్న కురిసిన భారీ వర్షాలకు మరి ఈ రోడ్డు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డంతో వాహనదారులకు ఈ రోడ్డు ప్రమాదకరంగా మారింది. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాల్యం వేదావతి హగిరి మీద శాశ్వత కాజువే నిర్మించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గుంతకల మయంగా మారిన మాల్యం వేదావతి →



# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**పుట్టపర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



జిల్లా ఎస్‌పి వి.రత్న

రానున్న నాలుగు రోజుల పాటు వర్షాలు అధికంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న సూచించారు. జిల్లాలో రానున్న నాలుగురోజులలో అధిక వర్షాల కారణంగా చెరువులు, కుంటలు, వాగులు,కెనాల్ వంకలునిండి నీటి ప్రవాహం అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. కావున అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రాత్రి కురిసిన వర్షాల కారణంగా కియా సమీపంలోని ప్రధాన రహదారి, శెట్టిపల్లి వద్ద, గుడిబండ సమీపంలోని చిగుతూరి చెరువు, కొత్తచెరువు మండలం మరకుంటపల్లి, కొడపగానిపల్లి, చెన్నేకొత్తపల్లి మండలం వెల్దుర్తి, చిన్నపరెడ్డిపల్లి, బత్తలపల్లి మండలం పొట్లమర్రి, వేల్పుమడుగు, సంఘాల పల్లి, కనగానపల్లి మండలంలోని ముక్తాపురం ప్రాంతాలలో రాకపోకలకు అంతరాయం కలిగాయని, మళ్ళీ వర్షాలు ఉన్నందున ప్రజలు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా కర్ణాటక, ప్రాంతంలోని పరగోడు నిండి పొర్లుతున్నందున చిలమత్తూరు, లేపాక్షి, గోరంట్ల, పుట్టపర్తి, కొత్తచెరువు, కేశాపురం, కనుముక్కల, చిత్రావతి సమీప ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాతడిన నివాసాలలో ఉండేవారిని గుర్తించి అన్ని జాగ్రత్తలు తీసుకొని సురక్షితమైన ప్రాంతంలో ఉండే విధంగా చూడాలన్నారు. లోతట్టు చెరువులు, వంకల సమీప ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని శాఖల అధికారులతో సమన్వయంచేసుకొని తగుచర్యలు తీసుకోవాలని ఎస్‌పి సూచించారు.

## 24న మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి

**అమరాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

అమరాపురం మండలంలో ఈ నెల 24న నిర్వహించనున్న పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి పాల్గొననున్నట్లు ఎంపిడిఒ రామారావు తెలిపారు. ఇందులో భాగంగా వారు మండలంలోని హలుకూరు. వీరాపురం, వీరపసముద్రం, వలస, అగ్రహారం గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తారని ఆయన తెలియచేశారు.

## రెండు గ్రామాల్లో పొలంపిలుస్తోంది

**విడపనకల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

మండలంలోని మళాపురము, పెద్దకొట్టాలవల్లి గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పెన్నయ్య కంది పంటలో నిర్వహించాల్సిన యాజమాన్యం పద్ధతులను రైతులకు వివరించారు. జొన్నపంటలో చీడ పీడల నివారణ గురించి కంది పంటలో మరూక మచ్చల పురుగు, శనగపచ్చ పురుగు నివారణకు యాజమాన్య పద్ధతులను వివరించారు. కంది పంట శాఖీయ దశ నుండి పూత దశలో వుందని శాఖీయ దశలో వున్న పంటలో ప్రస్తుతం అందుబాటులో వున్న తేమను వినియోగించుకుని అంతర పంటలు సాగు చేసుకోవాలని వేరుశనగ, ఆముదం, జొన్న, పెసర, మినుములు అంతర్ పంటలుగా అనుకూలమన్నారు. పత్తిలో అంతర్ పంటగా సోయాచిక్కుడు, కంది, ఆముదంలో అంతర్ పంటగా వేరుశనగ పంటలు సాగుచేసి లాభాలు పొందవచ్చన్నారు. అంతర్ పంటల్లో కందికి ప్రత్యేకత వుందని వీటి మొక్కల వేర్లు లోతుగా భూమిలోకి చొచ్చుకపోతాయని తేమను, పోషకాలను లోపలి పొరల నుండి తీసుకుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాఘవేంద్ర, మళాపురం సర్పంచు కరణం ఆశలత, వ్యవసాయ సహాయకులు యోగానంద, శివలత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చేపల పెంపకం వేలంపాట ద్వారా రూ.5.65 లక్షల ఆదాయం

**అమరాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని హేమావతి గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువులో చేపల పెంపకమం కొరకు మంగళవారం బహిరంగవేలంను గ్రామ పంచాయతీ సర్పంచు తిప్పేస్వామి అధ్యక్షతన ఇఓఆర్‌డి నాగమణి సమక్షంలో గ్రామ కార్యదర్శి నరేష్‌బాబు నిర్వహించారు. ఈ సందర్భంఆ హేంజేరు చెరువులో చేపల పెంపకంకు ఇ.రామచంద్రప్ప 2.25 లక్షలకు, పురవరం చెరువులో చేపల పెంపకం కొరకు ఎం.నింగరాజు 2.37 లక్షలకు, పున్నంకట్ట చెరువులో చేపల పెంపకం కొరకు తిప్పజ్జకు 78 వేల రూపాయల చొప్పున వేలంపాట దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వేలం పాట ద్వారా గ్రామ పంచాయతీకి 5.65 లక్షల ఆదాయం సమకూరినట్లు గ్రామ కార్యదర్శి నరేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, మాజీ సర్పంచు కుమారస్వామి, ఎంపిటిసి ఓంకారస్వామి, మాజీ ఎంపిటిసి శివకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కృష్ణమూర్తి, శివన్న, దయానంద్, శ్రీరామ్, ఓబుళరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వలసలో పొలంపిలుస్తోంది కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

**అమరాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

మండలంలోని వలస గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయాధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు హాజరైవారి శాఖల్లోజరుగుతున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సల్లపల్లి అమర్నాథ్‌రెడ్డి, సెరికల్చర్ అధికారి వేణుగోపాల్‌నాయక్, పశుసంవర్ధశాఖ కరిష్మా, రైతు సేవా కేంద్రాల అధికారి లక్ష్మి, మోహన్‌కుమార్, గ్రామ సర్పంచు హితేంద్ర, కె.రామప్ప, మండల కన్వీనర్ గణేష్, శివరుద్రప్ప, పంచాయతీ కన్వీనర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గౌసేపాక్ గార్వి కార్యక్రమం



గౌసేపాక్ గార్వి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న మహబూబ్ సుభాని జెండా కట్ట వద్ద గౌసేపాక్ గార్వి కార్యక్రమాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు డిఎస్పీ ఆదేశాల మేరకు బర్కత్‌షావలి దర్గా కమిటి సభ్యులు మరియు బ్రెడ్ శర్మాస్‌వలి, చమ్మా అస్లాం, లడ్డూ షఫి, అబూబకర్, ఖాజి మహ్మద్ సైఫుల్లా, ఖాజా పీరా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, డిఎస్పీ రవిబాబు మరియు అబ్దుల్ వహాబ్ జామి ఖాదిరి హాజరయ్యారు. అనంతరం ఫాతిహా మరియు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి భారీ సంఖ్యలో హాజరైన వారి కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ మహబూబ్ సుభాని గౌసేపాక్ గార్వి జరుపుకోవడం ఒక గొప్ప అదృష్టమని, ఈ విధంగా విస్తృతంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మహబూబ్ సుభాని ఖుత్బె రబానీ షాహే జిలాని రహ్మతుల్లా అలై అడుగుజాడలోన్ల నడిచి, ప్రతి ఒక్కరూ ప్రవక్త మహ్మద్ సల్లలాహు అలైహి వ సల్లం చూపిన మార్గంలో జీవించాలన్నారు. అన్ని మతాలు మనవేనని, మనవరకు సేవ చేయడం ప్రతి ఒక్కరి ధర్మమని, అందరూ సోదర బావంతో కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు జయనాయక్, వెంకటరమణ, తహసీల్దార్ నాగరాజు, ఎస్సైలు వలిబాష, బాలరాజు, అడ్వికేట్ అబ్దుల్‌వహాబ్, కణేకల్లు ఫకృద్దీన్, రిటైర్డ్ ఎస్సై హైదర్‌వలి, అహ్మద్, హాఫీస్ అమానుల్లా, ముజాహిద్‌రజా, రహమతుల్లా, అప్రఫి, పసుపులేటి నాగరాజు, హనుమంతరెడ్డి, ఖాజ, కౌన్సిలర్ ఫకృద్దీన్, గౌని ఉపేంద్రరెడ్డి, నారాయణస్వామి, నిజాముద్దీన్, దేవసముద్రం ఖలందర్, సిద్దిక్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఓలను ఉపసంహరించి వైద్య ఆరోగ్య ఉద్యోగులకు న్యాయం చేయండి

- మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరిన ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.కోదండరామిరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

వైద్య ఆరోగ్యశాఖలో ప్రస్తుతం అమలవుతున్న 143, 32 జీఓలను వెంటనే ఉపసంహరించి వేలాది మంది వైద్య ఆరోగ్య ఉద్యోగులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.కోదండరామిరెడ్డి విన్నవించారు. జిల్లా కేంద్రం అనంతపురంలో ఆయన అసోసియేషన్ ఇతర బాధ్యులతో కలిసి మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.కోదండరామిరెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో దీర్ఘకాలికంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఉద్యోగులకు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ రుణాలు, సరెండర్ లీవ్ మొత్తాలు, పీఏ, ఎఫ్‌టీ ఏడాది కాలంపాటు ఉన్న బకాయిలు వెంటనే అందేలా చూడాలన్నారు. రాష్ట్రంలోని వేలాది మంది ఉద్యోగుల శ్రేయస్సు దృష్ట్యా ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డి.మహేశ్వరరెడ్డి, కె.వేణుగోపాల్, టి.సిద్దే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్షానుపల్లిలో వైభవంగా దేవమ్మ, మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన

- భక్తిశ్రద్ధలతో కొనసాగిన బొడ్రాయి ప్రతిష్ట, చండి హోమం

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



ప్రతిష్టించిన దేవమ్మ, మారెమ్మ విగ్రహాలు

మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామంలో స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం ఆశ్వీయుజ బహుళ పంచమి మంగళవారం దేమ్మ, మారెమ్మ దారు విగ్రహ ప్రతిష్ట, గ్రామ శిల (బొడ్రాయి) స్థిర ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి. ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభమైన విగ్రహ ప్రతిష్టాప నోత్సవాల్లో భాగంగా తెల్లవారుజాము నుండి యంత్ర ప్రతిష్ట, అమ్మవార్ల విగ్రహాల చర ప్రతిష్ట కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా చండీహోమం, పూర్ణహుతి కార్యక్రమాలు జరుగగా అభిషేకాలు, అలంకరణ అనంతరం పూజలు, మహా మంగళ హారతి నిర్వహించారు. గ్రామం నుండే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు అఖిల భారత పశు గణన

- పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

ఈనెల 25వ తేదీ నుండి 2025 ఫిబ్రవరి 28 వరకు అఖిల భారత పశు గణన కార్యక్రమం జరుగుతుందని పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. పశు గణన కోసం ఇంటికి వచ్చే విషయ సేకరణ దారులకు పశువుల సమగ్ర సమాచారం అందించాలన్నారు. పశు గణన ద్వారా పశుగణ రంగ పథకాల రూపకల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటాయన్నారు. పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డివిజన్‌లోని 14 మండలాల్లో పశు గణనకు పశై వైద్యులను సూపర్‌వైజర్లుగా నియమించడం జరిగిందన్నారు. బొమ్మనహాలకు డాక్టర్ డాక్టర్ బి.వెంకటరెడ్డి, కణేకల్లుకు డాక్టర్ టి.సరోజ మృదుల, వజ్రకరూరుకు డాక్టర్ వి.క్రిష్ణమూర్తి నాయక్, గుంతకల్లుకు డాక్టర్ పి.మహేష్, డి.హీరేహాల్‌కు డాక్టర్ వి.అమరేషప్ప, రాయదుర్గంకు డాక్టర్ ఎ.శిరీష, డాక్టర్ డి.సూర్యనారాయణరెడ్డి, బ్రహ్మసముద్రం, గుమ్మగట్టకు డాక్టర్ పి.నవీన్‌కుమార్, ఉరవకొండకు డాక్టర్ ఎం.కాంతమ్మ, డాక్టర్ బి.శ్రీవిద్య, విడపనకల్లుకు డాక్టర్ పి.నరేష్‌కుమార్, శెట్టూరుకు డాక్టర్ కె.నాగలింగారెడ్డి, కుందుర్పికు డాక్టర్ బి.ప్రసాద్, కళ్యాణదుర్గంకు డాక్టర్ ఎన్.శ్రీనివాసగుప్త, డాక్టర్ పి.మంజునాథ్, బెలుగుప్పకు డాక్టర్ ఎ.రమేష్, కంబదూరుకు డాక్టర్ జి.సమతరెడ్డి, డాక్టర్ ఎం.రాధిక సూపర్‌వైజర్లు వ్యవహరిస్తారని డిడీ జి.వెంకటేష్ వివరించారు.

# భారీవర్షాలతో ఉధృతంగా ప్రవహిస్తున్న దూపులేటు వాగు

- ధర్మవరం, బత్తలపల్లి మధ్య రాకపోకలు బంద్ - వాగు ప్రవాహాన్ని తిలకించిన ప్రజలు





ధర్మవరం బత్తలపల్లి ప్రధాన రహదారిపై పోట్లమర్రి వాగువద్ద ప్రవహిస్తున్న నీరు, పోట్లమర్రి వద్ద వాగులో గంగపూజ చేస్తున్న మహిళ, ప్రవహిస్తున్న వాగును ఆసక్తిగా తిలకిస్తున్న ప్రజలు

**బత్తలపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
మండలంతో పాటు పైన ప్రాంతాలలో తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో పోట్లమర్రి గ్రామసమీపంలోని దూపులేటు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనికారణంగా ధర్మవరం, బత్తల పల్లిమధ్య రాకపోకలు బంద్అయ్యాయి. రోడ్డు పక్కన వాగుప్రవహిస్తుండడాన్ని వందలాది మంది ప్రజలు తిలకించడంతోపాటు వాగు ప్రవాహాన్ని సెల్ఫోన్లలో బంధించారు. సోమవారం రాత్రి నుండి మంగళవారం వేకువజాము వరకు కురిసిన భారీవర్షాల కారణంగా వాగులు,వంకలు కుంటలు, చెరువులు, కాలనీలలో ఎక్కడచూసిన వర్షపు నీరు నిండిపోయాయి. సత్యసాయి జిల్లాలోని ఎగువ మండలాలైన కనగానపల్లి మండలంలో అత్యధికం గా 198.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా రామగిరి మండలంలో 98.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీని కారణంగా కుంటిమద్ది, కనగానపల్లి గ్రామాలలోని చెరువులు నిండి మరువలు పారడంతో ఆ నీరు పోట్లమర్రి సమీపాన గల దూపులేటువాగు ఉధృతంగా ప్రవహించింది. ఈ నీరంతా మండలంలోనే అతిపెద్దదయిన అప్పరాచెరువులోకి చేరుతోంది. బత్తలపల్లి మండలంలో 60.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గొట్లూరు, ధర్మవరం చెరువులు నిండి మరువలు పారడంతో చిత్రావతి నదిలోకి నీరుభారీగాచేరుతోంది. చిత్రావతి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పెద్ద, పెద్ద చేపలు ఎగపడుతుండడంతో ప్రజలు వాటని పట్టుకునేందుకు ఎగబడ్డారు. రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యగా పోట్లమర్రి వాగువద్ద, సంగమేశ్వరం చెరువువద్ద, చిత్రావతి నదివద్ద ముందు జాగ్రత్త చర్యగా పోలీసులను నియమించారు. అప్పరాశ్చెరువు నిండితే సమీపంలోని గ్రామాలలో భారీగా భూగర్భజలాలు పెరుగుతాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వర్ష బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : పరిటాల శ్రీరామ్

- ధర్మవరం పట్టణంతోపాటు రూరల్ ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటన





నేలకూలిన కరెంటు స్తంభాన్ని పరిశీలిస్తున్న శ్రీరామ్, పంటను పరిశీలిస్తున్న పరిటాల శ్రీరామ్, ఇతర నాయకులు , గంగపూజ నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
భారీ వర్షం కారణంగా ధర్మవరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ అన్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా నష్టం జరిగిన ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటించారు. ధర్మవరం పట్టణంలోని పార్థసారధి నగర్, దుర్గా నగర్తోపాటు పలు ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటించారు. మున్సిపల్ కమిషనర్తో కలసి వర్షం కారణంగా జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. పలు చోట్ల చెట్లు కూలి ఇళ్లపై పడటంతో చాలా ఎక్కువ నష్టం వాటిల్లిందని బాధితులు పరిటాల శ్రీరామ్ వద్ద వాపోయారు. మరోవైపు మగ్గం గుంతల్లోకి నీరు వచ్చి వేల రూపాయలు నష్ట పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మవరం మండలం ఓబుళనాయుని పల్లి గ్రామానికి చెందిన రైతు కొల్లా ఆదెప్ప భూమిలో కరెంట్ ట్రాన్స్ఫార్మర్, స్తంభాలు రాత్రికురిసిన వర్షానికి నేలకూలగా వాటిని పరిశీలించారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి వాటిని వెంటనే పునరుద్ధరించాలన్నారు. నడిమిగడ్డపల్లి గ్రామానికి చెందిన రైతు అప్పానాయక్కు సంబంధించిన దాదాపు 5 ఎకరాల్లోని ద్రాక్షతోట, పంట కోసం ఉపయోగించే రాళ్ల మొత్తం పడిపోగా, శ్రీరామ్ బాధిత రైతును పరామర్శించి 50వేలు ఆర్థిక సహాయం అందించి ధైర్యంగా ఉండాలని నష్ట పరిహారం గురించి ప్రభుత్వంతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అలాగే ధర్మవరం చెరువు భారీ వర్షాలకు మరువ పారుతుండడంతో అక్కడ స్థానిక టిడిపి నాయకులతో కలిసి గంగపూజ చేశారు. ఇప్పటికే కమిషనర్ సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేసి నష్టాన్ని అంచనా వేసే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఇంకా వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ సూచించారు.

## ఉప్పర్లపల్లిచెరువుకు నీటిని విడుదల చేసిన టిడిపి నాయకులు

**బత్తలపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



చిత్రావతి నదిలో గంగపూజ చేస్తున్న దృశ్యం



ఉప్పర్లపల్లి చెరువుకు నీటిని విడుదల చేస్తున్న టిడిపి నాయకులు

మండలంలో విస్తారంగా వర్షాలు పడడంతో పాటు పైతట్టు ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా చిత్రవతి నదిలోకి నీరు చేరుతుండడంతో మండల తహశీల్దార్ స్వర్ణలత, టిడిపి కన్వీనర్ నారాయణరెడ్డి తదితరులు ఉప్పర్లపల్లి చెరువుకు గేటు ఎత్తి నీటిని విడుదల చేశారు. మంగళవారం మండలంలోని సంగమేశ్వరక్షేత్రంవద్దకు చేరుకున్న టిడిపి నాయకులు మండలకన్వీనర్ నారాయణరెడ్డి, సురేంద్రనాయుడు, చల్లాశ్రీనివాసులు, తహశీల్దార్ స్వర్ణలతలు మొదట చిత్రావతి నదిలో గంగపూజ నిర్వహించారు. అనంతరంచిత్రావతి నది నుండి ఉప్పర్లపల్లి కాలువకు ఏర్పాటు చేసిన గేటును ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మండలంలోని అన్ని చెరువులకు నీటిని ఇవ్వాలన్నదే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాలలోని చెరువులు నిండితే బోరుబావుల్లో నీరు సంవృద్ధిగా పెరిగి రైతులు పంటల సాగుకు అనుకూలంగా వుంటుందన్నారు. రైతుల కళ్లల్లో ఆనందం చూడడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ నాగభవ్య, టిడిపి నాయకులు రవి, బొజ్జి, చంద్రశేఖర, క్రిష్ణారెడ్డి, కేశవ, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## అగళి చెరువులోకి పారుతున్న నీరు

- కట్టు కాలువ ద్వారా అగళి చెరువులోకి నీరు

**అగళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



కట్టుకాలువ ద్వారా నీరు అగళి చెరువుకు చేరుతున్న దృశ్యం

ఎడతెరిపి లేకుండా ఎగువప్రాంతంలో కురుస్తున్న వర్షానికి అగళి మండలానికి ముఖ్యమైన సువర్ణముఖి పాయనుంచి కట్టు కాలువ ద్వారా అగళి చెరువుకు నీరు చేరడంతో అగళి మండల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా కసాపురం సమీపంలో జోపుకాలవ ద్వారా నీరు పారుతుండటంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పారుతున్న కాలువ నీటిని జడ్పిటిసి ఉమేష్ తదితరులు పర్యటించి కాలువలోకి దిగి సంతోషాన్ని వ్యక్తం చేశారు.



నీరు పారడాన్ని పరిశీలిస్తున్న జడ్పిటిసి

## వైఎస్ఆర్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి

**అగళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఇన్చార్జ్ గుండుమల

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అగళి మండలం పూలపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నగేష్, తిప్పేస్వామి, సుబ్బిరెడ్డి, రంగ, కావల రెడ్డి, కిష్టప్ప, దాదాపు 10 కుటుంబాలు కాంగ్రెస్పార్టీ, వైఎస్ఆర్సిపికి గుడ్బై చెప్పి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు. వీరికి కండువా కప్పి గుండుమల ఆహ్వానించారు. చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

## మృతురాలి ఆచూకి లభ్యం

**గుత్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



మృతురాలి ఫైల్ఫోటో


గుత్తి రైల్వేస్టేషన్ సమీపంలో ఈ నెల 20వతేదీ కన్యాకుమారి ఎక్స్ప్రెస్లో ప్రయాణిస్తూ మృతి చెందిన గుర్తుతెలియని మహిళ ఆచూకి లభ్యమైనట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతురాలు గుల్బర్గాకు చెందిన షహనాజ్బేగంగా గుర్తించారు. ఆమె గుండెపోటుతో మృతి చెందిందన్నారు. ఈ మేరకు మృతురాలి బంధువులకు సమాచారం అందించారు.

## ఫిట్స్తో విద్యార్థి మృతి

**గుత్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
గుత్తి పట్టణంలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఇ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాయిధనుంజయ అనే విద్యార్థి ఫిట్స్తో మృతి చెందాడు. సాయిధనంజయకు ఫిట్స్ రావడంతో అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కళాశాల యాజమాన్యం విద్యార్థిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..

- మంత్రి సత్యకుమార్ యాదవ్



పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

**ధర్మవరం, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపినట్లు తన కార్యాలయ సిబ్బంది హరీష్ తెలియజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ధర్మవరం చెరువుతోపాటు గొట్లూరు చెరువు, పలు గ్రామాల చెరువులు, వంకలు, వాగులు పొంగిపొర్లుతున్నాయని, పలు ప్రాంతాలలో రైతులు చేతికి అందిన పంట అధిక వర్షాల కారణంగా నష్టపోవడం జరిగిందన్నారు. ధర్మవరం మండలం నడిమిగడ్డపల్లి తండాలో ద్రాక్షతోట, దర్శనమల, ఏలుకుంట్ల, ముదిగుబ్బ, నార్సింపల్లిలో చాలా వరకు పంట నష్టం వాటిల్లిందని మంత్రి కార్యాలయ సిబ్బంది హరీష్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి సత్యకుమార్ యాదవ్కి ఇక్కడి పరిస్థితులను తెలియజేయడంతో ఆయన వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్లో సంప్రదింపులు జరిపి ఈ వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం కలగకుండా చూడాలని అధికారులను కోరారని, అలాగే పలుచోట్ల రైతులు సాగు చేసిన పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో, నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వారందరికీ ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్టు ఆయన వ్యక్తిగత కార్యదర్శి హరీష్ తెలిపారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన దేరంగుల ఉదయ్కిరణ్



న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న దేరంగుల ఉదయ్కిరణ్

**గుంతకల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన చల్లా గుణరంజన్రావును జాతీయ బిసి సంఘం అధ్యక్షులు, రాష్ట్ర బిజెపి నాయకులు దేరంగుల ఉదయ్కిరణ్ మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత న్యాయస్థానంలో మంచి తీర్పు ఇచ్చి పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆయన ఆకాంక్షించారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమీషనర్

**గుంతకల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమీషనర్

పట్టణంలోని 60 అడు గల రోడ్డు, బస్టాండ్ ప్రాం తాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను మంగళవారం ఉదయం మున్సిపల్ కమీష నర్ నయీమ్అహమ్మద్ పరిశీలించారు. అలాగే విజయనగర్కాలనీలో వున్న పార్కును ఆ వార్డు కౌన్సి లర్ ఉడదాల ప్రభాకర్తో కలిసి పరిశీలించారు. అనంతరం 17వవార్డు సచివాలయం పరిధిలో నెలకొన్న డ్రైనేజి సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ప్లానింగ్ శానిటేషన్ కార్యదర్శిని ఆయన ఆదేశించారు.

## ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా

**గుంతకల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**




ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, విద్యాదీవెన విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు వినోద్, వెంకటనాయక్ మాట్లాడుతూ 2018-19, 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ఫీజురీయింబర్స్మెంట్ 2,100 కోట్లు, వసతి దీవెనకు సంబంధించి 1400 కోట్లు పెండింగ్లో వున్నాయని గుర్తుచేశారు. వచ్చే నెలలో డిగ్రీ, ఇంజనీరింగ్ పరీక్షలు జరగబోతున్నాయన్నారు. యాజమా న్యాలు పెండింగ్ ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతి ఇస్తామని చెబుతుండడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ ఫీజులు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారు ఆర్డీఓ శ్రీనివాస్కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఖిల్, శివమణి, మధు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## నెరమెట్ల, వ్యాసాపురం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

- రైతుల సందేహాలను నివృత్తి చేసిన ఏవో శుభకర్, పశువైద్యురాలు దివ్య

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో జి.శుభకర్

మండల పరిధిలోని నెరమెట్ల, వ్యాసాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారి శుభకర్, పశు వైద్యురాలు డాక్టర్ దివ్య పంట పొలాలను సందర్శించిన రైతు సేవా కేంద్రాల్లో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఏవో శుభకర్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులను సమాయత్తం చేయడమే పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉద్దేశమన్నారు. కందిలో ప్రస్తుతం శెనగపచ్చ పరుగు ఉందని దాని నివారణకు ఉద్ధృతిని బట్టి 1 నుంచి 2 గ్రాముల ఇమామక్టిన్ బెంజొయెట్ను ఒక లీటరు నీటిలో కలిపి వాగాలన్నారు. అధికపూత, పిందెలకు గ్రోత్ ప్రమోటర్లు వాడాలని, పొటాషియం నైట్రేట్ 1 నుంచి 1.5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడంవల్ల మొక్క సమాంతరంగా ఎదిగి అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. మొక్కజొన్నలో కంకి, గింజ ఎదుగుదలకు 2 గ్రాముల బోరాన్ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. పశు వైద్యురాలు డాక్టర్ దివ్య మాట్లాడుతూ గోకులం షెడ్లు అందుబాటులో ఉన్నాయని కావాల్సివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒక ఎకరం పొలంలో మేత గడ్డిని రెండు సంవత్సరాలు పెంచుకుంటే 90వేల రూపాయలు ప్రభుత్వం ద్వారా అందిస్తారని, ఎద్దులు, ఆవులు, ఇతర పశువులు ఉన్న రైతులు ఒక్కొక్క పశువుకు 450 రూపాయలు ఏడాదికి బీమా కట్టుకుంటే అనారోగ్యంవల్ల పశువు చనిపోతే ప్రతి పశువుకు 0వేల రూపాయల చొప్పున బీమా సాయం అందించడం జరుగుందన్నారు. పశువుల్లో వచ్చే వ్యాధులు, నివారణోపాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాసాపురం ఉప సర్పంచ్ గిరి, ఉమేష్, వన్నూరుస్వామి, రామదాసు, నెరమెట్ల రైతులు భీమప్ప, జగన్నాథ్, శ్రీధర్రెడ్డి, రంగారెడ్డి, ఆర్ఎస్కే సిబ్బంది వన్నప్ప, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిటి అకాడమీతో అవగాహన ఒప్పందం

**గుంతకల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న దృశ్యం

చెన్నైకి చెందిన ఐసిటి అకాడమీతో శ్రీశంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల యాజమాన్యం అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ తెలిపారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో అకాడమీ రీజినల్ ప్రతినిధి ప్రదీప్కుమార్, కళాశాల శిక్షణాధికారి కె.రాకేష్, కంప్యూటర్ విభాగం అధిపతి నటరాజ్తో కలిసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగకరమైన వర్క్షాపులు, ఇంటర్న్షిప్లతో పాటు ప్లేస్మెంట్ అందించేందుకు ఒప్పందం ఉపయోగపడుతుందన్నారు. అలాగే నూతన విద్యావిధానంలో విద్యార్థులు విద్యార్థి దశలోనే కావాల్సిన నైపుణ్యాలను శిక్షణ ద్వారా పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సురేష్బాబు, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, బసెట్టి కృష్ణయ్య, సుల్తాన్బాష, బాలగంగాధర్తిలక్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 450 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం

- ఇద్దరు వ్యక్తులు అరెస్టు, రెండు ద్విచక్రవాహనాలు సీజ్

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



పట్టుబడిన కర్నాటక మద్యం, మోటారు బైక్లతో ఏసీ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సుహాసిని, సిబ్బంది

కర్నాటక రాష్ట్రం రూపనగుడి నుండి అక్రమంగా తరలిస్తున్న 450 హైవార్డ్స్ చేర్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ఐదుగురు వ్యక్తులను అరెస్టుచేసి రెండు ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ ఇన్స్పెక్టర్ ఆర్.రవిచంద్ర తెలిపారు. పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దాడుల వివరాలను వెల్లడించారు. జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ మునిస్వామి, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రామ్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాత్రి విడపనకల్లు మండలం హావళిగి పాత చెక్పోస్టువద్ద అనంతపురం ఏసీ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సుహాసిని, ఉరవకొండ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వీరస్వామి సిబ్బంది ఉమ్మడిగా రూట్ వాచ్ నిర్వహించారన్నారు. ఈ క్రమంలోనే కర్నాటక రాష్ట్రం రూపనగుడి నుండి రెండు ద్విచక్రవాహనాల్లో విడపనకల్లు మండలం పాల్తూరు చెందిన వన్నూరుస్వామి, గోవిందవాడకు చెందిన అనీల్కమార్ కర్నాటక మద్యం తరలిస్తుండగా అరెస్టుచేసి మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దాడులపై రెండు కేసులను నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపర్చి మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జ్యూడీషియల్ రిమాండ్కు తరలించడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్.రవిచంద్ర వివరించారు.

## రెవెన్యూ డివిజన్ పరిధిలో కనగానపల్లిలో అత్యధిక వర్షపాతం నమోదు

- ఆర్డిఓ మహేష్ వెల్లడి

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



ఆర్డిఓ మహేష్

ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఈ నెల 21వ తేది ఉదయం 8 గంటల నుంచి 22వ తేది ఉదయం 8:30 గంటల వరకు కురిసిన వర్షపాతం వివరాలను ఆర్డిఓ మహేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ పరిధిలో కనగానపల్లి మండలంలో 198.2 మి.మీ అధిక వర్షపాతం నమోదైందని, అదే విధంగా ధర్మవరంలో 78.6 మి.మీ, బత్తలపల్లిలో 60.4, తాడిమర్రిలో 56.4, ముదిగుబ్బలో 72.4 చెన్నేకొత్తపల్లిలో 95.4, రామగిరిలో 98.4 మొత్తం 659.8 మి.మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఓ గోపాల్ పాల్గొన్నారు.

## ధర్మవరం చెరువుకు గంగపూజ చేసిన మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి అనుచరవర్గం

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



గంగపూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో ధర్మవరంచెరువుకు అత్యధికంగా నీరు చేరుతోంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు అనుచరులు చెరువు కట్ట వద్దకు వెళ్లి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 2017 సంవత్సరంలో ధర్మవరం చెరువులో ముళ్లకచెట్లు వ్యర్థాలతో నిరుపయోగంగా ఉన్న ధర్మవరం చెరువును అప్పటి ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తన సొంత నిధులతో లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి వాటిని తొలగించడం జరిగిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో శ్రీశైలం డ్యాం నుంచి హంద్రీనీవా కాలువ ద్వారా ధర్మవరం చెరువుకు పై నియోజకవర్గ ఎన్నిక అడ్డంకులు సృష్టించినా కాలువ వందలాది మంది పోలీస్ వారి నడుమ కాలువ గట్టలపై గస్తీ పెట్టి సూర్యనారాయణ స్వయంగా తిరుగుతూ ధర్మవరం ప్రాంతం రైతన్నలు బాగుండాలన్న దృఢ సంకల్పంతో నీరును తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడిబండ చెరువుకు గండి

- మరమ్మత్తులు చేపట్టిన అధికారులు

**గుడిబండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



చెరువుకు మరమ్మత్తులు చేయిస్తున్న ఈఓఆర్డి, పంచాయితీ కార్యదర్శి

మండల కేంద్రానికి సమీపంలో ఉన్న చౌడువును ఎంపిడిఓ గంగాధర్ పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులోకి నీరు చేరుతున్న సందర్భంలో చెరువకు గండి పడటంతో ఎంపిడిఓ గంగాధర్ చెరువును పరిశీలించారు. తదనంతరం ఎంపిడిఓ సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించడంతో ఈఓఆర్డి నాగరాజునాయక్ పంచాయితీ కార్యదర్శి ప్రకాష్, ఇరిగేషన్ డిఈ తిరుమలేశ్వర్రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాసులు చెరువును పరిశీలించి మరమ్మత్తులు చేపట్టారు.

## తహశీల్దారు లేక ప్రజల అవస్థలు

**గుడిబండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



గుడిబండ తహశీల్దారు కార్యాలయం

గుడిబండ మండలంలో తహశీల్దారు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా వివిధ పనుల నిమిత్తం తహశీల్దారు కార్యాలయానికి వచ్చే ర్పజలు గత నెల రోజులుగా తహశీల్దారు లేక పోవడంతో తీవ్ర నిరుత్సాహంతో వెనుతిరిగి వెళ్లిపోయారు. ముఖ్యంగా రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని గుడిబండ మండలానికి తహశీల్దారును నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

05ATP22_05ATP22.qxd 22-10-2024 PM 10:50 Page 1



## డిఎస్‌పిని సత్కరించిన బిజెపి నాయకులు



డిఎస్‌పిని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

తాడిపత్రి డిఎస్‌పి రామకృష్ణుడును మంగళవారం బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డిఎస్‌పిని శాలువాతో సత్క రించారు. పోలీసుస్టేషన్‌లో పెండింగ్‌లో వున్న కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని వారు డిఎస్‌పిని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు, ఎస్‌సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మందాల శివ, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకంబగిరి, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చుకోట శివయ్య పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం

- సిఐ శివగంగాధర్‌రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతన్న సిఐ

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని చుక్కలూరు హైస్కూల్‌లోని విద్యార్థులకు మంగళవారం పోలీసు అమరవీరుల త్యాగాల గురించి సిఐ వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎంతో మంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక విధి నిర్వహణలో అమరులయ్యా రన్నారు. వారి త్యాగానికి గుర్తుగా పోలీసుఅమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ



విద్యార్థికి పుస్తకాలు అందచేస్తున్న దృశ్యం

**యాడికి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

మండలంలోని వేములపాడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం రాయలచెరువు గ్రామానికి చెందిన మాదాల సంజీవరాయుడు కుమారుడు మాదాల నవీన్‌కుమార్ విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా దాదాపు 10 వేల రూపాయల విలువ చేసే నోటుపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమలాపురంలో రీ సర్వే గ్రామసభ




గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**యల్లనూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

మండలంలోని తిరుమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ సర్పంచు రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో రీ సర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ శర్వాణి మాట్లాడుతూ గతంలో గ్రామంలో రీ సర్వే జరిగిందని కావునా రైతులు భూముల హద్దుల వద్ద ఏమైనా సమస్యలు వుంటే అవి సరి దిద్దుకుకోవచ్చని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ గుద్దడంతో యువకుడు మృతి ఇద్దరికి గాయాలు

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో**



మృతి చెందిన భానుప్రకాష్‌రెడ్డి, ప్రమాద దృశ్యాలు

ట్రాక్టర్ గుద్దడంతో యువకుడు మృతి, ఇద్దరికి గాయాలైన సంఘటన మంగళవారం నార్పల మండలకేంద్రంలోని ఎస్సార్ పెట్రోల్ బంక్ వద్ద చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు..గూగూడు నుంచి నార్పలకు బైకులో వస్తున్న యువకులను వెనుక వైపు నుంచి అతి వేగంగా వచ్చిన ట్రాక్టర్ గుద్దడంతో సుల్తాన్ పేటకు చెందిన రామచంద్రారెడ్డి కుమారుడు నొస్సం భానుప్రకాష్ రెడ్డి(19) అక్కడికక్కడే మృతి చెందాడు. సతీష్, ప్రణీతలకు గాయాలు కావడంతో స్థానిక ప్రాథమిక వైద్య శాలలో ప్రథమ చికిత్స చేసి అనంతపురానికి తరలించారు. ఇటీవల కాలంలో గూగూడు రోడ్డు, సుల్తాన్ పేట పరిసరాల్లో రోడ్డు ప్రమాదాలు అధికమయ్యాయి. గూగూడు రోడ్డులో పలు ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ప్రభుత్వ బాలుర, బాలికల, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల కూడా ఉన్నాయి. ఇటీవల కాలంలో గూగూడు రోడ్డులో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను చూసి పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆదంఒళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాల వద్ద వేగ నియంత్రికులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత ం అనంతపురం తరలించారు.

## పిఆర్‌సి క మిటీ, ఐఆర్ ప్రకటన, సిపిఎస్ రద్దు, జిఓ 117 రద్దుపై క్యాబినెట్‌లో ఆమోదించాలి

- ఎపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ నేతలు




మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ అనంతపురం శాఖ నేతలు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా శాఖ ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ భవనంలో పత్రికా సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ నిర్వహించారు. ఈ నెల 23న బుధవారం జరగనున్న క్యాబినెట్ సమావేశంలో పిఆర్‌సి కమిటీ పునర్వ్యవస్థీకరణ తక్షణమే ఐఆర్ ప్రకటన, సిపిఎస్ రద్దు అంశాలను అజెండాలో చేర్చి చర్చించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీపి కబురు పంపాలని ఆర్థిక, జిఎడి శాఖల క్యాబినెట్‌కు పంపే ప్రతిపాదనలలో వీటిని చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ కార్యదర ఇశ బి.నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ రమణ, సర్దార్‌వలి, రామకృష్ణ ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉదిరిపికొండలో ఉచిత న్యాయ సేవ సదస్సు

**కూడేరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి వరప్రసాద్‌యాదవ్

కూడేరు మండల పరిధి లోని ఉదిరిపికొండ తాండ గ్రామ పంచాయితీలో మంగళ వారం ఉచిత న్యాయ సేవా సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ మూర్తి వరప్రసాద్ యాదవ్ ఉదిరిపికొండ తాండ గ్రామా న్ని సందర్శించి ఎస్సీ, ఎస్టీ వారికి అందుతున్న ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు. రెవెన్యూ, మున్సిపాలిటీ, లేబర్ కోర్టు కేసులు, కుటుంబ తగాదా కేసులు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ తగాదాలు, మోటర్ వాహన యాక్సిడెంట్ పరిహారపు కేసులు, లోక్ అదాలత్ ద్వారా రాజి మార్గములో కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి శివ ప్రసాద్ యాదవ్, కూడేరు ఎంపిడిఓ కుళ్లాయిస్వామి, తహశీల్దారు మండల స్థాయి అధికారులు గ్రామ సర్పంచు ఎస్టీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వయనాడ్ వరద బాధితులకు విలువల బడి విద్యార్థుల విరాళం

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో**



కేరళ సీఎంకు విరాళం అందజేస్తున్న దృశ్యం

సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ప్రజా కళాకారుడు ఎస్కే లెనిన్‌బాబు మంగళవారం ఉదయం 11 గంటలకు త్రివేంద్రంలోని కేరళ రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రి పినరయి విజయ్‌ని కలసి వయనాడు వరద బాధితుల సహాయార్థం విలువల బడుల విద్యార్థులు సేకరించిన 20 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. వయనాడ్ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్‌లోని సుదూర ప్రాంతమైన అనంతపురం జిల్లా కుందుర్పి నుంచి విలువలబడి విద్యార్థులు పంపిన విరాళం పట్ల విజయన్ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. విద్యార్థులను అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడం కోసం, పర్యవరణ పరిరక్షణ కోసం విలువలబడుల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఎంతగానో అభినందించారని లెనిన్ బాబు అన్నారు.

## ప్రెస్ క్లబ్ కొచ్చిన అనంతపురం మేయర్

- సమస్యలు విన్నవించిన జర్నలిస్టులు

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



సమస్యలను మేయర్‌కు వివరిస్తున్న జర్నలిస్టులు

అనంతపురం కార్పోరేషన్ మేయర్ వసీం మంగళవారం అనంతపురం లోని ప్రెస్‌క్లబ్‌కు వచ్చి అక్కడ నెల కొన్న సమస్యలను స్వయంగా పరిశీ లించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తానని మేయర్ హామీ ఇచ్చారు. ప్రెస్ క ్లబ్‌లోకి వచ్చిన వర్షపు నీరు బయటికి వెళ్లడం లేదని, క్లబ్ ఆవరణంలోని నీరు నిలువ వల్ల అసౌకర్యంగా ఉందని బయటవైపు నుంచి ప్రెస్‌క్లబ్‌లోకి వాహనాలు రావాలంటే ఇబ్బందిగా ఉందని తదితర సమస్యలను జర్నలిస్ట్ నాయకులు ప్రత్యేకంగా మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మచ్చా రామలింగారెడ్డి, ఆజాద్, భోగేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక చికిత్సపై శిక్షణసదస్సు

ఇండియన్ రెడ్‌క్రాస సొసైటీ అనంతపురం శాఖ ఛైర్పస్‌న్ కాపు భారతి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ మరియు ప్రగతిపథం యూత్ అసోసియేషన్ సహకారంతో ప్రాథమిక చికిత్స పై శిక్షణ సదస్సును మూడు రోజులపాటు ఇంఇయన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం అనంతపురం నందు నిర్వహించబడునని ఈ సందర్భంగా కార్యదర్శి మోహన్ క్రిష్ణ తెలియజేశారు. ఈ శిక్షణా తరగతులలో అనంతపురం ఉమ్మడి జిల్లాలోని వివిధ కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగస్తులు, ఆర్ఎంపి డాక్టర్లు, స్వచ్ఛంద సేవా ప్రతినిధులు, కళాశాల విద్యార్థులకు ప్రాథమిక శిక్షణ నందు సిపిఆర్, ప్రాణాపాయ స్థితిలో తమను తాము ఎలా కాపాడుకుంటూ ఇతరులను ఎలా కాపాడాలో తదితర అంశాలపై శిక్షణనిచ్చి, అనంతరం వారికి సర్టిఫికేట్లు ఇవ్వబడునని అక్టోబర్ 26,27 తేదీలలో నిర్వహించే ఈ శిబిరానికి ఆసక్తి ఉన్నవారు 984949788, 9390982098 నెంబర్లను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## నేడు సర్వేపై గ్రామ సభ

**గాండ్లపెంట, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

మండలంలోని మలమీదపల్లె పంచాయితీలో సామచేను బయలులో నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దారు పేర్కొన్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ సభలో వినతిపత్రాలు అందజేయాలని తెలియజేశారు.

## వర్ష బీభత్సం.. తెగిన చెరువు కట్ట

- గొర్రెలు, మేకలు నష్టపోయిన కాపర్లు - పంటను తీవ్రంగా నష్టపోయిన రైతులు - పరిశీలించిన సీపీఎం నేతలు



మృతి చెందిన గొర్రెలు, మేకలు

**రాప్తాడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

రాప్తాడు మండలంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షా లకు మండలంలోని పలు గ్రామాలు జలదిగ్బంధమై భారీ నష్టం వాటిల్లింది.. వివరాల్లోకి వెళితే.. బండమీదపల్లి గ్రామానికి చెంది న బోయ లావణ్య భర్త మాధవయ్య, బండమీదపల్లి గ్రామంలో 80 గొర్రెలతో జీవనోపాధి చేసేవా రు. సోమవారం కురిసిన భారీ వర్షాలకు అర్ధరాత్రి చెరువు తెగిపోయి 70 గొర్రెలు, మేకలు కొట్టుకుపోయాయి. తన ఆరు సంవత్సరాల కొడుకు, నాలుగు సంవత్సరాల కూతురుతో కలిసి కాపాడుకునే ప్రయత ంన చేసింది. 80లో పదింటిని మాత్రమే కాపాడుకుంది. ఈమె భర్త మాధవయ్య అకస్మా త్తుగా ఐదు రోజుల క్రితం చనిపోయాడు. పెద్ద కొడుకు నల్లప్ప పాముకాటుకు గురై తొమ్మిది నెలల క్రితం చనిపోయాడు. ఇల్లు గానీ సెంటు భూమికానీ లేదు. గ్రామంలోని సల్లాపురమ్మ గుడి పూజారిగా, అక్కడే ఉంటున్నారు. అని ఇలాంటి వారిని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. చెరువు తెగడం వల్ల నష్టపోయిన కుటుంబాలను పరామర్శి ంచారు. రామిరెడ్డి అనే రైతుకు చెందిన మూడు ఎకరాల చీనీతోట, గ్రామా నికి చెందిన 70 ఎకరాల వరిపంట నీట కొట్టుకుపోయింది. హరిజన రామకృష్ణ అనే రైతు మూడున్నర ఎకరాల్లో వేసిన వేరుశనగ ముందు రోజు రాత్రి తొలగించి పొలంలోనే కుప్పలు వేశారు. మొత్తం పంట కొట్టుకుపోయింది. యం.బం డమీదపల్లి గ్రామంలో జిల్లా ఉన్నతస్థాయి అధికారులు పర్యటించి నష్టపో యిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామాంజి నేయులు, మండల కార్యదర్శి పోతులయ్య పాల్గొన్నారు.

## పోటెత్తిన పండమేరు వాగు జలమయమైన పలు కాలనీలు





పొంగిపొర్లుతున్న పండమేరు వాగు



జలమయమైన రాప్తాడు మండల ప్రాంతాలు

**రాప్తాడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

సోమవారం రాత్రి కురిసిన వర్షానికి రాప్తాడు సమీపంలోని పండమేరు వాగు ప్రవాహంతో మండలంలోని ప్రాంతాలు జలమయ మయ్యాయి. రాత్రి వేల అతి భారీ వర్షంతో గాఢ నిద్రలో ఉన్న ప్రజలు అల్లాడిపోయారు. సమాచారం తెలుసుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. పండమేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పరిసర ప్రసన్నాయనపల్లి, కళాకారుల కాలనీ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. గత రాత్రి నుంచి చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల్లో భారీ వర్షంక ఉరిసింది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కనగానపల్లి మండల పరిధిలోనే బండమీదపల్లి చెరువుకు గండి పడటంతో పంటలకు భారీ నష్టం వాటిల్లింది. మండలంలో కురుస్తున్న భారీ వర్షఆలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## ఇండిగ్యాప్ ధ్రువీకరణ ద్వారా నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు, అధిక మార్కెటింగ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

**నంబులపూలకుంట, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

నంబులపూలకుంట మండలంలోని వెలిచెలమల గ్రామంలోని బి.పోమేనాయక్ ఉత్తమ పంటల యాజమాన్య పద్దతుల (జిఎపి) వేరుశనగ పంట దృవీకరణలో భాగంగా ఎక్స్టర్నల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ యస్.రవి సందర్శిచండం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తి కంపెనీ వారితో ఒప్పందం చేసుకున్న 5 మంది రైతులు వేరుశనగ కాయల నమూనాలను వారి పొలాలకు వెళ్లి రైతుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ.. ఈ పథకం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఉత్పత్తుల నాణ్యత పెంపుదల, వ్యవసాయ కూలీల ఆరోగ్యం, వారి భద్రత ఆర్థికంగా నిర్ణయాత్మక శక్తిని పెంపొందించడం, తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక గిట్టుబాటు ధర కల్పించడం పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఉత్పత్తి దారుల క ంపెనీలతో ఒప్పందం చేసుకున్న రైతులు సమక్షంలో వేరుశనగ నమూనాలను సేకరించారు. ఇలా సేకరించిన నమూనాలో పురుగుమందులు, ఎ రువుల అవశేషాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవడానికి బెంగుళూరులోని పరీక్ష కేంద్రానికి పంపించి ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు యస్.సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి వి.లోకేశ్వర్‌రెడ్డి, టెక్నికల్ అడ్వైజర్ (మండల వ్యవసాయ అధికారి) లక్ష్మప్రియ, గ్రామ రైతులు, వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి



అమడగూరు చెరువు మరువ పారుతున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. కావునా చిన్నారుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వుండాలని ఎస్ఐ వెంకటనారాయణ తెలిపారు. చెరువులు, కుంటలు, వాగుల వద్దకు చిన్నారులను పంపరాదన్నారు. భారీ వర్షాలకు అమడగూరు చెరువు నిండి మరువ పారుతుండడంతో వాహనాల రాకపోకలను పోలీసులు, రెవెన్యూ సిబ్బంది వేరేదారికి మళ్లించారు.

## అరుణోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ




అరుణోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మండల అధికారులు

**నల్లచెరువు, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

నల్లచెరువు మండల కేంద్రంలోని స్థానిక జడ్పిహెచ్‌స్కూల్ నందు అరుణోదయ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షులు నాగమల్లు మంగళవారం వయో వృద్దులకు , అనాధలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమానికి తహసీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా, ఎస్సై మగ్బూల్‌బాషా, స్కూల్ హెచ్ఎం విజయలక్ష్మిలు హాజరయ్యి వారి చేతుల మీదుగా వయోవృద్దులకు 100మందికి దుప్పటున్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మగ్బూల్‌బాషా మాట్లాడుతూ అరుణోదయ స్టేషన్ ట్రస్టు వాళ్లు సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు వయో వృద్దులకు అనాధలకు మేమున్నామని ముందుకు వచ్చి ఏదో ఒక తమవంతు వృద్దులకు ఏం చేస్తూ ఉంటారని, అదేవిధంగా కదిరి ప్రాంతంలో పరిసరాలలో ఆర్టీసి బస్టాండ్, రైల్వేస్టేషన్ సమీపంలో వీధులలో ఎక్కడ కొంత మంది వృద్దులు చలికి వణుకుతూ పడుకుంటారని, వీరికి కూడా అక్కడక్కడ ట్రస్టు తరుపున టిలు పంపించాలని పంపిణీ చేయాలని తెలిపారు. పస్ట్ తరుపున దుప్పట్లు స్వీకరించిన వారు ప్రతి ఒక్కరూ ఒక మొక్కలు నాటాలని చెట్టు ఆక్సిజన్ వల్ల మనిషికి ఎంతో ఉపయోగకరమని సూచనలు ఇచ్చారు.

## ఓడిసిలో భారీ వర్షం

- పొంగి పొర్లుతున్న చెరువులు, తెగిన వంతెన...
- స్తంభించిన రాకపోకలు



పొంగి ప్రవహిస్తున్న చౌడేపల్లి చెరువు



తెగిపోయిన సున్నంపల్లి వంతెన

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చౌడేపల్లి, గౌరాపురం చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకూ ఎడతెరపి లేకుండా 55.4 మిల్లీ మీటర్ల భారీ వర్షం కురవడంతో సోమావతినదికి వదరప్రవాహం పోటెత్తి సున్నంపల్లి వద్ద నిర్మించిన వంతెన తెగిపోయింది. దీంతొ సున్నంపల్లి, మలకవారిపల్లి, పెద్దగుట్లపల్లి, కర్నాటక బాయిపల్లి, గొర్తుపల్లి తదితర ప్రాంతాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి విషయం తెలియడంతో అధికారులను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగుకుండా యుద్ధప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని అదేశించారు. స్పందించిన సర్పంచ్ దారా లక్ష్మిదేవమ్మ, స్థానిక టిడిపి నాయకులు అధికారులకు సమాచారం తెలియచేశారు. ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, తహశీల్దార్ అనంతాచారి, సబ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరెడ్డి, ఈఓఆర్డీ కేశవరెడ్డితో పాటు పంచాయితీ రాజ్ శాఖ, రెవెన్యూ సిబ్బంది సున్నంపల్లి వంతెన వద్దకు చేరుకుని తాత్కాలిక ఏర్పాట్లును చేసి రాకపోకలను పునరుద్ధరించారు. గతంలో స్థానిక నాయకులు కమీషన్లుకు కక్కుర్తిపడి సున్నంపల్లి వంతెన నాసిరకంగా నిర్మాణం చేపట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికలు బహిరంగా విమర్శించారు.

అల్పపీడన ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు మండల వ్యాప్తంగా ఉన్నవాగులు, వంకలు సైతం నిండి జలకళను సంతరించుకున్నాయి. నేడు, రేపు భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

